TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 152 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.27.12.2025 పేజీలు : 8, వెల:రూ.2.00


PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## నీళ్లపై నిగ్గు తేలుద్దాం




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రానికి సంబంధించిన నీటి వాటాలపై ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అవాస్తవాలు, అసత్యాలు ప్రచారం చేస్తోన్న నేపథ్యంలో ఈనెల 29 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ఆ పార్టీపై ఎదురుదాడికి దిగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశా నిర్దేశం చేశారు. కృష్ణా, గోదావరి బేసిన్లలో తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన నీటి వాటాలు, బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఒప్పందాలపై అంకెలు, సంఖ్యలు, గణాంకాలతో సిద్ధం కావాలని ఆయన ఆదేశించారు. ఈ ప్రిపరేషన్‌లో భాగంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు ఎంపీలకు కూడా పవర్ పాయింట్ ప్రజంటేషన్ (పీపీటీ) ఇప్పించాలని సీఎం నిర్ణయించారు. ఆ మేరకు అన్ని వివరాలను తెప్పించాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఆయన కోరారు. ప్రజా ప్రతినిధులకు అర్థమయ్యేలా సూటిగా, స్పష్టంగా, విడమరిచి చెప్పాలని ఆయన మంత్రికి విజ్ఞప్తి చేసినట్టు అధికార పార్టీ వర్గాలు తెలిపాయి. సీఎం సూచనల మేరకు కొత్త ఏడాది ప్రారంభం రోజైన జనవరి ఒకటిన హైదరాబాద్ బేగంపేటలోగల ప్రజా భవన్‌లో మంత్రి ఉత్తమ్ పీపీటీ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ప్రజాభవన్ అధికారులు తెలిపారు. పీపీటీకి విధిగా హాజరు కావాలంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఇప్పటికే ఆదేశాలు వెళ్లాయి. జనవరి ఒకటిన షరా మామూలుగా ఉండే పార్టీలు, వేడుకలకు వెళ్లాల్సి ఉంటుందని, అందువల్ల ఆ రోజు కాకుండా మరో రోజు పీపీటీ ఇవ్వాలంటూ పలువురు ప్రజా ప్రతినిధులు కోరినప్పటికీ సీఎం తిరస్కరించారని సమాచారం. అసెంబ్లీలో సీరియస్‌గా చర్చించాల్సిన అంశం కాబట్టి, జనవరి ఒకటిన ఎవ్వరికీ మినహాయింపునిచ్చేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేసినట్టు తెలిసింది. కాగా జనవరి 2న కృష్ణా జలాలపై, 3న గోదావరి జలాలపై శాసనసభలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఈ చర్చలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభిస్తారు. సీఎం రేవంత్ రెడ్డి చర్చలో పాల్గొంటూ అనేక విషయాలను సోదాహరణంగా వివరించనున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీ హీటెక్కటం ఖాయంగా కనబడుతోంది. కాగా ఈనెల 29న శాసనసభ, మండలి శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఆ రోజు కార్యకలాపాల తర్వాత జనవరి ఒకటికి ఉభయ సభలు వాయిదా పడనున్నాయి.

## తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోంది..అసెంబ్లీకి కేసీఆర్..!





హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో పార్టీ సీనియర్ నేతలతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశం ముగిసింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల తదుపరి కార్యాచరణపై నేతలతో చర్చించారు. "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి కారణంగా తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. తెలంగాణకు కాంగ్రెస్ ఎప్పుడూ ద్రోహమే చేస్తోంది. బీఆర్ఎస్‌కు తప్ప.. మరే ఇతర పార్టీకి తెలంగాణపై పట్టింపులేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టాల్సిందే. ప్రజల్లోకి వెళ్దాం. ఉద్యమాన్ని నిర్మిద్దాం. నీటి హక్కులు పరిరక్షించుకునే బాధ్యత బీఆర్ఎస్‌పైనే ఉంది. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని అసెంబ్లీ వేదికగా వివరిద్దాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ద్రోహాన్ని అసెంబ్లీ వేదికగా చెబుదాం" అని పార్టీ నేతలతో కేసీఆర్ అన్నట్టు సమాచారం. ఈనెల 29న శాసనసభకు కేసీఆర్ హాజరయ్యే అవకాశముందని, అసెంబ్లీ సమావేశాల తర్వాత బీఆర్ఎస్ బహిరంగ సభలు ఉంటాయని పార్టీ నేతలు తెలిపారు.

## ప్రజల్లోకి వెళదాం



మెదక్ ప్రాంతీయ ప్రతినిధి/మర్కుర్ : అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించాల్సిందేనని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆ పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొంతమంది సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాకు చెందిన నేతలు హాజరైనట్టు తెలిసింది. అర్ధరాత్రి వరకు ఈ సమావేశం కొనసాగింది. పార్టీ నేతల నుంచి అందిన సమాచారం ప్రకారం పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి తదుపరి కార్యాచరణపైనే ఎక్కువ సేపు చర్చించినట్టు తెలిసింది. ఈ నెల 29 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిలదీయాలని నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం మూడు చోట్ల వేర్వేరుగా బహిరంగ సభలు జరపాలని నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరి స్తున్న వైఖరిని ప్రజలకు తెలియజేసేందుకు రాష్ట్రమంతా తిరగాలని అనుకున్నారు. ఈనెల 29న శాసనసభకు కేసీఆర్ హాజరవుతారా? లేదా? అన్నది స్పష్టత రాలేదు. హాజరవుతారు అని నాయకులు అంటున్నారు. 'పాలమూరు %-% రంగారెడ్డి ఎత్తిపోతల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి కారణంగా తెలం గాణకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. కాంగ్రెస్‌ది నాటి నుంచీ తెలంగాణ పట్ల ఎప్పుడు ద్రోహమే. తెలంగాణను బీఆర్ఎస్ తప్ప మరే ఇతర పార్టీ పట్టించుకోవటం లేదు.' అని నేతలతో కేసీఆర్ వ్యాఖ్యానించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టేందుకు ప్రజల్లోకి వెళ్లాలని, తెలంగాణ నీటి హక్కులను పరిరక్షించుకునే బాధ్యత బీఆర్ఎస్‌పైనే ఉందని ఆయన తెలిపారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అసెంబ్లీ వేదికగా వివరించాలన్నారు.

## రైతుభరోసా పథకం నిలిపివేత..! ప్రభుత్వం క్లారిటీ





హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణలో రైతు భరోసా పథకాన్ని నిలిపివేస్తున్నారని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదు. ఆ వార్త పూర్తిగా అవాస్తవం, నిరాధారమైనది, దురుద్దేశపూర్వకంగా ప్రచారం చేశారని సంబంధిత అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ విషయాన్ని తెలంగాణ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ విభాగం 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. 'రైతుభరోసా కింద తెలంగాణ వ్యాప్తంగా 65 లక్షల మందికి పైగా రైతులు లబ్ధి పొందుతున్నారు. ఆ పథకాన్ని ప్రభుత్వం ఆపడం లేదు. అలాగే నిలిపివేయడమూ లేదు. ప్రస్తుతం, సంబంధిత జిల్లా కమిటీలు నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వం నుండి ఆర్థికసాయం అందేలా చూసుకోవడానికి గ్రౌండ్ వెరిఫికేషన్‌ను నిర్వహిస్తున్నాయి. అలాగే, ఆర్థికశాఖ కూడా లబ్ధిదారులకు చెల్లింపులు చేయడం కోసం వారి జాబితాను సిద్ధం చేసి తిరిగి తనిఖీ కూడా నిర్వహిస్తోంది. రైతుభరోసా నిలిపివేస్తున్నారని అని ప్రచారమవుతున్న వార్త పూర్తిగా అవాస్తవం, అలాగే లబ్ధిదారులను తప్పుదోవ పట్టించే విధంగా ఉంది.

ఈసారి రైతు భరోసా అమలులో ప్రభుత్వం కీలక మార్పులు చేస్తోంది. గతంలో సాగు చేయని భూములకు కూడా నిధులు వెళ్తున్నాయనే విమర్శలు ఉండటంతో.. ఈసారి టెక్నాలజీని జోడించింది. రాష్ట్రంలోని వ్యవసాయ భూములను ఉపగ్రహ చిత్రాల ద్వారా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఏ భూమిలో పంట సాగు చేస్తున్నారు.. ఏ భూమి ఖాళీగా ఉంది అనే వివరాలను డిజిటల్ మ్యాపింగ్ ద్వారా సేకరిస్తున్నారు.

కేవలం పంటలు సాగు చేసే రైతులకే ఈ పథకం వర్తించేలా నిబంధనలు కఠినతరం చేస్తున్నారు. సాగులో లేని రియల్ ఎస్టేట్ వెంచర్లు, గుట్టలు, ఇతర బంజరు భూములకు ఈ సాయాన్ని నిలిపివేసే అవకాశం ఉంది. దీనివల్ల ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గడమే కాకుండా.. నిజమైన రైతులకు లబ్ధి చేకూరుతుంది. ఈ నెల 29 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ఈ నిబంధనలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసే అవకాశం ఉంది.

## హైదరాబాద్ నగర పాలనలో నూతన దశ




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: జీహెచ్ఎంసీ పరిధిలో 20 పురపాలికలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లు కలిపి మొత్తం 27 పట్టణ స్థానిక సంస్థలను (యూఎల్‌బీలు) విలీనం చేయడంతో హైదరాబాద్ (జీహెచ్ఎంసీ) నగర పురపాలన నూతన దశ సంతరించుకుంది. విలీనంతో జీహెచ్ఎంసీ పరిధి 650 చదరపు కిలోమీటర్ల నుంచి 2,053 చదరపు కిలోమీటర్లకు విస్తరించగా, విస్తీర్ణం, జనాభా పరంగా దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా జీహెచ్ఎంసీ అవతరించిందని అధికారులు చెబుతున్నారు. దీనికి సంబంధించి జీహెచ్ఎంసీ ప్రకటన విడుదల చేసింది.

వార్డుల పునర్వ్యవస్థీకరణ.. 150 నుంచి 300కు పెంపు

జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా నగర విస్తరణకు అనుగుణంగా వార్డుల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీని ద్వారా ప్రజాప్రాతినిధ్యాన్ని మరింత బలోపేతం చేయడం, పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించడం తద్వారా విస్తరించిన పట్టణ ప్రాంతాల్లో పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని ప్రభుత్వం తెలిపింది.

జోన్లు, సర్కిళ్ల పునర్నిర్మాణం

పెరిగిన పరిపాలనా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు జీహెచ్ఎంసీని 6 జోన్ల నుంచి 12 జోన్లు, 30 సర్కిళ్ల నుంచి 60 సర్కిళ్లుగా పునర్వ్యవస్థీకరించారు. ప్రస్తుతం 1.34 కోట్లకు పైగా జనాభా ఉన్న నగరానికి ఈ మార్పులు వికేంద్రీకృత పాలనను మరింత బలోపేతం చేయనున్నాయి.

జోనల్ కమిషనర్ల నియామకం

నూతన పరిపాలనా నిర్మాణానికి అనుగుణంగా, జీహెచ్ఎంసీకి 12 మంది జోనల్ కమిషనర్లను ప్రభుత్వం నియమించింది. వీరు శుక్రవారం బాధ్యతలు స్వీకరించడంతో, పునర్వ్యవస్థీకరించిన జోన్లలో పరిపాలన తక్షణమే అమల్లోకి వచ్చింది. దీనివల్ల క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ, పాలన మరింత బలోపేతం కానుంది.

సమతుల్య, సుస్థిర పట్టణ అభివృద్ధి దిశగా

పన్నులు, సరళీకృత పరిపాలనతో జీహెచ్ఎంసీ ఆర్థిక, సంస్థాగత సామర్థ్యం గణనీయంగా పెరిగింది. ఈ పునర్వ్యవస్థీకరణతో సమతుల్య పట్టణ అభివృద్ధి, మెరుగైన విపత్తుల, వరదల నిర్వహణ, నగర కేంద్రం నుంచి చివరి ప్రాంతాల వరకూ సమాన మౌలిక వసతుల కల్పన జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. విస్తరించిన, పునర్వ్యవస్థీకరించిన జీహెచ్ఎంసీ సమర్థ పాలన, సమగ్ర, సుస్థిర పట్టణ వృద్ధి అనే లక్ష్యాలతో హైదరాబాద్ భవిష్యత్తుకు ఒక ఏకీకృత విధానాన్ని ప్రతిబింబిస్తోంది. ప్రపంచస్థాయి మెట్రోపాలిటన్ నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే దిశగా ఇది కీలక అడుగుగా భావిస్తున్నట్టు పలువురు నిపుణులు అభిప్రాయపడ్డారు.

## దమ్ముంటే హామీల అమలుపై శపథం చెయ్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దమ్ముంటే హామీల అమలుపై శపథం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు దోసల అనిల్‌రెడ్డితోపాటు ఆయన అనుచరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి కేటీఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఎక్కడి నుంచి వచ్చారు, ఆయన ప్రయాణం ఎక్కడి నుంచి మొదలైందని ప్రశ్నించారు. రోడ్ల మీద పెయింటింగ్ వేసుకునేటోడని అన్నారు. జీవితంలో ఎవరైనా చిన్న స్థాయి నుంచి పెద్ద స్థాయికి రావాలనీ, అందులో తప్పు లేదనీ, కానీ మంచి పనులు చేసి రావాలని చెప్పారు. లంగ పనులు, దొంగ పనులు చేసి బ్యాగులు, సంచులు మోసి దొరికిపోయి జైలుకు వెళ్లి అదేదో పెద్ద గొప్ప విషయం అన్నట్టు పోజులు కొడుతున్నారని ఆరోపించారు.

ఢిల్లీకి మూటలు మోస్తూ పైసలిచ్చి ముఖ్యమంత్రి పదవిని తెచ్చుకున్నారని అన్నారు. సీఎం పదవిలో ఉన్న వారికి సంతోషం ఉండాలి కానీ కేసీఆర్‌పై రోజూ ఏడుపేందుకని ప్రశ్నించారు. ఆయన మాట్లాడే భాష ఏందనీ, తమకు రాదా?అని అడిగారు. తాను హైదరాబాద్ గల్లీల్లో పెరిగిన వాడిననీ, ఉర్దూ, హిందీ, తెలుగు, ఇంగ్లీష్‌లో పొల్లు పోకుండా తిట్టే తెలివి ఉందన్నారు. కానీ సీఎం కుర్చీకి గౌరవం ఇస్తున్నామని చెప్పారు. కేసీఆర్‌ను బయటకు రా అంటే వచ్చి ప్రెస్‌మీట్ పెట్టి పోయిండని అన్నారు. దానికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ముచ్చెమటలు పట్టినయనీ, చలిజ్వరం వచ్చిందని చెప్పారు. ఇప్పుడు అసెంబ్లీకి రమ్మంటున్నారని అన్నారు. బయటకు వస్తేనే తట్టుకోలేకపోయినవు, అసెంబ్లీకి వస్తే గుండె ఆగి చస్తావని రేవంత్‌రెడ్డినుద్దేశించి వ్యాఖ్యానించారు. తాను గుంటూరులో చదివితే రేవంత్‌రెడ్డికి వచ్చిన నొప్పేంటని ప్రశ్నించారు. ఆయన మాత్రం ఆంధ్రా నుంచి అల్లున్ని తెచ్చుకోవచ్చా?అని అడిగారు. ఆయన పేరు చిట్టినాయుడు కాకుండా భీమవరం బుల్లోడు అని పెడితే బాగుంటుందన్నారు.

మా నాయన పేరు బరాబర్ చెప్పుకుంటా

తండ్రి పేరు చెప్పుకుని బతుకుతున్నా అని రేవంత్‌రెడ్డి అంటారనీ, తమ నాయన గొప్పోడు, తెలంగాణ తెచ్చిన మొగోడు, మొనగాడు అని బరాబర్ చెప్పుకుంటా ఇందులో తప్పేముందని కేటీఆర్ అన్నారు. తాను చెప్పుకోకుంటే ఇంకెవరు చెప్తారని అన్నారు. రేవంత్‌రెడ్డి కూడా సక్కటి పనులు చేస్తే ఆయన పిల్లలు, మనవడు కూడా ఆయన పేరు చెప్పుకుంటారని సూచించారు. రేవంత్‌రెడ్డి శపథం చేయాల్సింది వ్యక్తుల మీద కాదనీ, ఇచ్చిన హామీల అమలుపై అని తెలిపారు. ఆరు గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారో శపథం చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వలేనోడు, కోటి మందిని కోటీశ్వరులను ఎలా చేస్తారని ప్రశ్నించారు.

## తెలంగాణ సాహితి లిటరరీ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

హైదరాబాద్:అమృత్ తెలంగాణ: హైదరాబాద్ బుక్ ఫెయిర్ లో తెలంగాణ సాహితి లిటరరీ ఫెస్ట్ -2026 పోస్టర్ ను ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, ప్రకృతి కవి జయరాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి మాట్లాడుతూ 2026 ఫిబ్రవరి 7,8 తేదీల్లో ఏవి కాలేజీ,హైదరాబాద్‌లో తెలంగాణసాహితి దశాబ్ది సాహిత్యోత్సవాలు జరుగుతున్నట్టు తెలిపారు. అనంతరం సుద్దాల అశోక్ తేజ, జయరాజ్ లు మాట్లాడుతూ ఈ దశాబ్దంలో తెలంగాణ రాష్ట్రంలో వచ్చిన సాహిత్యాన్ని గ్రంథస్థం చేస్తూ తెలంగాణసాహితి ఒక ప్రత్యేక సంచిక తీసుకురావడం చాలా గొప్ప పని అని అన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి మాట్లాడుతూ తెలంగాణ సాహితి యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తెలంగాణ సాహితి లిటరరీ ఫెస్ట్ ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుక్ ఫెయిర్ అధ్యక్షులు కవి యాకూబ్, కార్యదర్శి ఆర్. వాసు, కేంద్ర సాహిత్య అకాడెమీ యువ పురస్కార గ్రహీతలు మోర్సీమార్గరెట్, తగుళ్ల గోపాల్, తెలంగాణ సాహితి నాయకులు అనంతోజు మోహన్ కృష్ణ, ఏబూషి నర్సింహ,శరత్ సుదర్శి, యువ కవులు, రచయితలు తండ హరీష్ గౌడ్, బండారురాజ్ కుమార్,శ్రీనివాస్ గౌడ్, పేర్లరాము, రూప్ కుమార్ డబ్బీకర్ పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, పెండింగ్‌లో ఉన్న ఎయిర్‌పోర్ట్ (విమానాశ్రయం) నిర్మాణ పనులను త్వరలోనే పట్టాలెక్కిస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.



ఎయిర్ పోర్ట్ మ్యాప్ ను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పక్కన పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి శుక్రవారం సాయంత్రం ఆయన స్థానిక ఎయిర్‌పోర్ట్ మైదానాన్ని సందర్శించి, విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో పాటు ఆదిలాబాద్ ఎంపీ జి. నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ, నిర్మాణ స్థలం యొక్క మ్యాపింగ్, ఇతర సాంకేతిక అంశాలను వారు ఈ సందర్భంగా అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు సంబంధించిన భూమి యొక్క సరిహద్దులు, అందుబాటులో ఉన్న విస్తీర్ణంపై అధికారులు మ్యాపింగ్‌ను మంత్రికి చూపించి, వివరాలను నివేదించారు.

**ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ,**

ఈ విమానాశ్రయం నిర్మాణం ఆదిలాబాద్ జిల్లా ప్రజల చిరకాల స్వప్నం. ఈ ప్రాజెక్టు పూర్తి కోసం కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. తెలంగాణలోని మారుమూల ప్రాంతాలన్నింటినీ దేశంలోని ప్రధాన నగరాలతో అనుసంధానించాలనే ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. నిర్మాణ పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభమయ్యేందుకు ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి కూడా ఈ ప్రాజెక్టుకు పూర్తి సహకారం ఉంటుందని ఆశిస్తున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తే, ఈ ప్రాంత ప్రజల రవాణా, వ్యాపార అవసరాలు తీరుతాయన్నారు.

ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణ ప్రక్రియలో మరింత వేగం పుంజుకునేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ విమానాశ్రయం భవిష్యత్తులో ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి, పర్యాటక రంగానికి ఊతమిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఎస్పీ అఖిల్ మహాజన్, విమానాశ్రయాల అథారిటీ ఆఫ్ ఇండియా (AAI)కి చెందిన ఇంజినీర్లు, ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమిషనర్ రాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సోయా రైతులను ఆదుకోవాలి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరిన మంత్రి జూపల్లి

**సోయా రైతుల కష్టాలను వివరించిన మంత్రి జూపల్లి**

**నాఫెడ్ ద్వారా తక్షణమే సోయాబీన్ కొనుగోళ్లు చేపట్టాలి**

**నేరడిగొండ మార్కెట్ యార్డులో రైతులను కలిసి సమస్యలు తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు**





అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి : ఆదిలాబాద్: సోయాబీన్ సాగు చేసి ఇబ్బందుల్లో ఉన్న రైతులకు న్యాయం చేయాలని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నాఫెడ్ (NAFED) ద్వారా తక్షణమే కొనుగోళ్లు జరిపించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. శుక్రవారం ఆదిలాబాద్ పర్యటనలో ఉన్న కిషన్ రెడ్డిని పెన్ గంగా గెస్ట్ హౌస్‌లోమంత్రి జూపల్లి కలిసి రైతుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులతో కలిసి వారి సమస్యలను కిషన్ రెడ్డికి వివరించారు.

రైతుల కష్టాలను వివరించిన మంత్రి

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. అకాల వర్షాల వల్ల సోయాబీన్ పంట నాణ్యత దెబ్బతినడంతో పాటు సోయాబీన్ రంగు మారిదంని.. ఇది రైతులకు మరింత శాపంగా మారిందని వివరించారు. మార్కెట్ యార్డుల్లో రైతులు తమ పంటను విక్రయించేందుకు రోజుల తరబడి ఎదురుచూస్తున్నారు. కొనుగోళ్లు నిలిచిపోవడంతో గ్రామాల్లోని రైతుల ఇళ్లలోనే సోయా నిల్వలు పేరుకుపోయాయి. కేంద్రం చొరవ తీసుకుంటేనే రైతులకు మద్దతు ధర దక్కుతుంది" అని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.

నేరడిగొండ మార్కెట్ యార్డులో ఆకస్మిక తనిఖీ

కేంద్ర మంత్రితో భేటీకి ముందు మంత్రి జూపల్లి కృష్ణారావు నేరడిగొండ మార్కెట్ యార్డును ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ పంటతో వేచి ఉన్న రైతులతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని వారికి హామీ ఇచ్చారు. సోయాబీన్ కొనుగోళ్లలో నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించాలని ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర వ్యవసాయ శాఖకు లేఖ రాశారని మంత్రి జూపల్లి ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, కేంద్రం కూడా సానుకూలంగా స్పందించి నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రిమ్స్‌లో నూతన క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభం

## పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషి

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : పేద ప్రజలకు అత్యున్నతమైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ ఆస్పత్రిలో రూ. 23.75 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ సెంటర్ ను ఆయన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు ప్రసూతి గది, మైనర్ ఓటీ, 13 పడకల ఐసోలేషన్ వార్డులను కూడా ప్రారంభించారు.

**అనంతరం ఆస్పత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ,**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నాయని వివరించారు. ముఖ్యంగా వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలను పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం రూ. 1.50 లక్షల కోట్లు వెచ్చిస్తోందని తెలిపారు. వైద్య విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయ ఉత్పత్తులకు నాణ్యమైన గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూగర్భ జలాలు పెంచేందుకు ప్రతి వర్షపు నీటిని సంరక్షించుకోవాలని సూచించారు. త్వరలోనే ఆదిలాబాద్‌లో కేంద్రీయ విద్యాలయం ప్రారంభోత్సవం ఉంటుందని ప్రకటించారు.

**జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ,**

ఆదిలాబాద్ జిల్లాలో సామాజిక వర్గాలు అధికంగా ఉన్నందున, వారి ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ కింద ఆరోగ్య, వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మాతా, శిశు మరణాలను తగ్గించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం చేపడుతుందని ప్రకటించారు. ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య సేవలను రూ. 5 లక్షల నుండి 10లక్షలకు పెంచామని, ఇప్పటివరకు సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ కింద రూ. 800 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. నూతనంగా 6,956 మంది స్టాఫ్ నర్సులను, 4,330 మంది డాక్టర్లను నియమించినట్లు వెల్లడించారు. ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తనవంతు సహాయం చేస్తుందని హామీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సమన్వయంతో ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి తక్షణ చర్యలు చేపడుతున్నాయని మంత్రులు స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని ఆదిలాబాద్ ఎంపీ జీ. నగేష్ అన్నారు. రిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తున్న క్రిటికల్ కేర్ బ్లాక్ పూర్తయితే ఆదిలాబాద్‌తో పాటు సమీప జిల్లాల ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వైద్య రంగంలో ఈ ప్రాజెక్టు మైలురాయిగా నిలుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. అలాగే జిల్లాలో ప్రతిపాదిత ఎయిర్‌పోర్ట్ నిర్మాణం ద్వారా ఆదిలాబాద్ జిల్లా ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా అమలు చేసేందుకు తాను కేంద్ర ప్రభుత్వ స్థాయిలో పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ స్పష్టం చేశారు.

**ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ,**

ఎన్నో ఏళ్లుగా ప్రజలు కోరుకుంటున్న అభివృద్ధి పనులు ఇప్పుడు కార్యరూపం దాలుస్తున్నాయని అన్నారు. రిమ్స్ ఆసుపత్రిని అత్యాధునిక వైద్య సదుపాయాలతో అభివృద్ధి చేయడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని తెలిపారు. జిల్లాలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు కల నెరవేరే దిశగా అడుగులు పడుతున్నాయని, ఇది ఆదిలాబాద్ భవిష్యత్తును మారుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బోథ్, ఖానాపూర్ నియోజకవర్గాల శాసన సభ్యులు అనిల్ జాదవ్, వెడ్మా బొజ్జు, ఎమ్మెల్సీలు విఠల్, కొమురయ్య జిల్లా గ్రంథాలయ చైర్మన్ నర్సయ్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ జి సర్పంచుల సంఘం కార్యవర్గం ఎన్నిక..

**ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో సర్పంచిగా గెలిచిన గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి ని నర్సాపూర్ జి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు**

**నిర్మల్ జిల్లా సర్పంచ్ల సంఘం0 అధ్యక్షుడిగా గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి ని ఎన్నుకోవడం లాంఛనమే**



నర్సాపూర్ జి మండల సర్పంచుల కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న సర్పంచులు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ (జి): డిసెంబర్ 26 అమృత్ తెలంగాణ నర్సాపూర్ (జి) మండల సర్పంచుల సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా నిమ్మల లలితా శ్రీధర్ రెడ్డి(టెంబరేణీ ), అధ్యక్షుడుగా గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి(నర్సాపూర్ (జి)), ఉపాధ్యక్షులుగా చెన్న వసంత, లస్మయ్య,(గొల్లమాడ) జనరల్ సెక్రటరీగా నార్వాడే ప్రవీణ్ కుమార్,(కుస్లి) జాయింట్ సెక్రటరీగా జాదవ్ అరుణ్ లాల్,(బూరుగుపల్లి (జి)), ట్రెజరర్ గా చంద్యాలఎన్నుకున్నారు మురళి(అర్లి(కే))లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, పాల్గొన్నారు.

# గొల్లమాడ మహిళా సంఘ భవనానికి హై స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి 20 లక్షల నిధుల మంజూరు

**గొల్లమడ సర్పంచ్ వసంత లక్ష్మణ్, కు ప్రొసిడింగ్ కాపీ అందజేసిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి.......**

నిర్మల్ జిల్లా బైంసా డిసెంబర్ 26అమృత తెలంగాణ బైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సాపూర్ జి మండలంలోని గొల్లమాడ గ్రామంలో మహిళా సంఘ భవనం నిర్మాణం, హైస్కూల్ ప్రహరీ గోడ నిర్మాణం కొరకు ప్రొసీడింగ్ కాపీని గురువారం మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, అందజేయడం జరిగింది. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, కు మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గొల్ల మాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్న వసంత లక్ష్మణ్, మాజీ సర్పంచ్ పాపేన్ రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, నాకిడి నవీన్, ఉప సర్పంచ్ లుపాల్గొన్నారు గాఫూర్, గజానాన్ మాజీ సర్పంచ్ దుప్పే గణేష్, ఏఎంసీ డైరెక్టర్ లు మహిపాల్, సాయికిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు



గొల్లమడ కాంగ్రెస్ నాయకులకు నిదుల మంజూరి ప్రొసిడింగ్ కాపీని అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే పెట్టాలి రెడ్డి

# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యా మహాసభలను విజయవంతం చేయాలి

ఆలేరు : అమృత్ తెలంగాణ: ఈ నెల 28,29 తేదీల్లో జనగామలో జరుగనున్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యా మహాసభలను విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. మండల టీఎస్ యుటిఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో మండల టీఎస్ యుటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఏ. వెంకట యాదవ్,ప్రధాన కార్యదర్శిగా ఎం.డి. సయ్యద్,కోశాధికారిగా అంజయ్య ఎన్నికయ్యారు. అలాగే మండల కమిటీ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి ఎం.డి. సయ్యద్ మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యా విధానాలపై ఉపాధ్యాయులు చర్చించుకునే కీలక వేదికగా రాష్ట్ర విద్యా మహాసభలు నిలుస్తాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల హక్కులు,ప్రభుత్వ విద్య పరిరక్షణ,విద్యా రంగ సమస్యలపై గట్టిగా స్వరం వినిపించాల్సిన అవసరం ఉందన్నారు. జనగామలో నిర్వహించనున్న రాష్ట్ర విద్యా మహాసభలకు మండలంలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ముదిరాజ్ సర్పంచుల సన్మాన సభను విజయవంతం చేయాలి



భువనగిరి : అమృత్ తెలంగాణ: ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన ముదిరాజ్ సర్పంచులకు హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించే ముదిరాజ్ సర్పంచ్ల సన్మాన సభను జయప్రదం చేయాలని ముదిరాజ్ సమన్వయ కమిటీ నాయకులు పిట్టల అశోక్, పిట్టల బాలరాజు, గుర్రాల శివ నాగేందర్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం భువనగిరి క్లబ్ ఆవరణలో సన్మాన సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా గెలుపొందిన ముదిరాజ్ సర్పంచులకు తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30న హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్, ముదిరాజ్ కోపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజులు హాజరవుతారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గెలుపొందిన ముదిరాజ్ సర్పంచులు సన్మాన సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కుక్కదువు సోమయ్య, సాదు విజయకుమార్, ఉడుత భాస్కర్, ఎనబోయిన జాంగిర్, బోయిని బాలయ్య, చాగంటి నరసింహ, బిస్కుంట సత్యనారాయణ, దిడ్డికాడి భగత్, గుర్రాల మల్లేష్, డొప్ప వెంకటేష్, జిన్న మల్లేష్ పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయ అభివృద్ధికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.

## రూ.30 లక్షలతో హనుమాన్ ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.



హనుమాన్ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ జిల్లా డిసెంబర్ 26 అమృత్ తెలంగాణ నిర్మల్ పట్టణంలోని ప్రియదర్శిని నగర్ కాలనీలో రూ. 30 లక్షలతో శ్రీ కార్య సిద్ధి హనుమాన్ ఆలయ ప్రహరీ గోడ (కాంపౌండ్ వాల్) నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, శంకుస్థాపన చేశారు. ముందుగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, ఆడెపు సుధాకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, తాజా మాజీ కౌన్సిలర్లు నవీన్, నరేందర్, భూపతి రెడ్డి, స్థానిక నాయకులు గంజి రాజు, స్వప్నిక్ , పట్టణ బీజేపీ నాయకులు అల్లం భాస్కర్, శ్రీరామోజు నరేష్, వోడ్నాల రాజు, భరత్, జింక సూరి, నర్సయ్య, ఉత్తూరు పోశెట్టి, మురళి, కన్నా, సతీష్, నంద కిషోర్, నూకల సంతోష్, భీమ్ రావ్, బంటి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో చైనా మాంజా పై ఆకస్మిక తనిఖీలు.

## నిషేధిత చైనా మాంజా విక్రయించిన జైలు తప్పదు
## వన్ టౌన్ పరిధిలో ముగ్గురిపై, మూడు కేసులు నమోదు
## రూ 17,800/- విలువగల 27 చరకాల చైనా మాంజా స్వాధీనం
## వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్.








అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి పక్షులతో పాటు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించిన, వినియోగించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్ తెలిపారు. సంక్రాతి పండుగ సమిపిస్తున్న వేళ యువత గాలి పటాలను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగుర వేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత వినియోగించే చైనా మాంజా ( సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షుల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషులకు గాయాలు కావడం జరుగుతుంది. ఎవరైనా చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది, ఇది చట్టవిరుద్ధమని, ఈ చైనా మాంజా నియంత్రణ కై ప్రతిరోజు ప్రత్యేక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగానే వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అశోక్ రోడ్డు ప్రాంతంలో తనిఖీల నిర్వహించగా,

1 శ్రీ లక్ష్మీ షాప్ వద్ద కూరగాయల శ్రీనివాస్ వద్ద 15,800 విలువ గల 18 చైనా మాంజా చేరకాలను,

2 బుర్రెవర్ వంశీకృష్ణ (33) s/o స్వామి, వద్ద రూ 1200 విలువగల 8 చైనా మాంజాలను.

3 గుండవేని శ్రీకాంత్ వద్ద ఎనిమిది వందల విలువచేసే ఒక చైనా మాంజాను స్వాధీనం చేసుకొని ముగ్గురిపై ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో మూడు కేసులను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే డైల్ హండ్రెడ్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీలలో ఎస్సై నాగనాథ్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్లుల గ్రామ సర్పంచ్ తిరుపతి గారి ప్రమాణ స్వీకార కార్యక్రమం లో పాల్గొన్న జువ్వాడి నర్సింగ్ రావు. కోమి రెడ్డి విజేయ్ ఆజాద్.

## ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.
## ప్రజలకు సేవ చేసి మంచి పేరు తెచ్చుకోవాలి.
## కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు





అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్ 26: మెట్ పల్లి మండల వెల్లుల్ల గ్రామ సర్పంచ్ గా గూడూరు తిరుపతి శుక్రవారం ప్రమాణస్వీకారం చేయగా ఇట్టి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన గూడూరు తిరుపతి ని ఉప సర్పంచ్ ని వార్డ్ సభ్యులను జువ్వాడి నర్సింగరావు శాలువాల తో సన్మానించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు సేవ చేసి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకుపోవాలని అందుకు ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు. గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పక్షాన ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన వ్యక్తికి ముఖ్యమంత్రి సహాయ ద్వారా మంజూరైన 25వేల రూపాయల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

వెల్లుల గ్రామంలోని మహాలక్ష్మి టెంపుల్ వెళ్లే రోడ్డుకు జువ్వాడి రత్నాకర్ రావు రోడ్డుగా నామకరణం చేశారు.అనంతరం SDF నిధుల నుండి వెల్లుల రామచంద్రంపేట మున్నూరు కాపు సంఘ భవనానికి మూడు లక్షల రూపాయల ప్రొసీడింగ్ పత్రాన్ని మరియు విట్టంపేట విడీసీ భవనానికి నాలుగు లక్షల రూపాయల ప్రొసీడింగ్ లను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు అందజేశారు.


# ఆదిలాబాద్ రిమ్స్ ఆవరణలో రూ.23.75 కోట్లతో నూతనంగా నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ భవన సముదాయాన్ని ప్రారంభించడం జరిగింది.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ రిమ్స్ ఆవరణలో రూ.23.75 కోట్లతో నూతనంగా నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ భవన సముదాయాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు , ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రారంభించడం జరిగింది. క్రిటికల్ కేర్ భవనంతో రోగులకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులోకి రావడమే కాకుండా అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్ లేదా ఇతర నగరాలకు వెళ్లాల్సిన అవసరం తప్పనుంది. అంతకుముందు జిల్లా కేంద్రానికి విచ్చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మావల వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అభివృద్ధికి ఎంత చేసినా తక్కువేనని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్య రంగంలో ఇంకా ఎంతో చేయాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. రిమ్స్‌లో నెలకొన్న సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉన్నప్పటికీ వైద్య రంగానికి విశేష ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. నర్సింగ్, వైద్యులు, ఇతర ఆరోగ్య సిబ్బంది పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పెన్ గంగా గెస్ట్ హౌస్‌లోమంత్రి జూపల్లి కలిసి రైతుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులతో కలిసి వారి సమస్యలను కిషన్ రెడ్డికి వివరించారు. సోయాబీన్ సాగు చేసి ఇబ్బందుల్లో ఉన్న రైతులకు న్యాయం చేయాలని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నాఫెడ్ (NAFED) ద్వారా తక్షణమే కొనుగోళ్లు జరిపించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు.. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. అకాల వర్షాల వల్ల సోయాబీన్ పంట నాణ్యత దెబ్బతినడంతో పాటు సోయాబీన్ రంగు మారిదని.. ఇది రైతులకు మరింత శాపంగా మారిందని వివరించారు. మార్కెట్ యార్డుల్లో రైతులు తమ పంటను విక్రయించేందుకు రోజుల తరబడి ఎదురుచూస్తున్నారు. కొనుగోళ్ల నిలిచిపోవడంతో గ్రామాల్లోని రైతుల ఇళ్లలోనే సోయా నిల్వలు పేరుకుపోయాయి. కేంద్రం చొరవ తీసుకుంటేనే రైతులకు మద్దతు ధర దక్కుతుందని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.

# 2010 సంవత్సరం కంటే ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపుకు అవసరమైన చట్ట సవరణ చేయాలని కేంద్రమంత్రికి TUTF విజ్ఞప్తి



తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ - ఆదిలాబాద్
Telangana United Teacher's Federation
TUTF
Adilabad District
Reg. No. 51/2011
President: Sairi Srikanth Cell: 8520807141
Genreral Secretary M. Jalander Reddy Cell: 9441711817

Lr No. 36/2025 Date: 26-12-2025

శ్రీయుత గౌరవనీయులైన
కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రిగారు
శ్రీ జి. కిషన్ రెడ్డి గారికి
నమస్కరించి వ్రాయునది,

విషయము: 2010 సంవత్సరం కంటే ముందు నియమితులైన ఉపాధ్యాయులకు TET (Teacher Eligibility Test) నుంచి మినహాయింపు కల్పించేందుకు RTE చట్టం-2009 Section-23 సవరణ చేయవల్సిందిగా విజ్ఞప్తి.

దేశవ్యాప్తంగా 2010 సంవత్సరానికి ముందు వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో నియమితులైన 25 లక్షల మంది ఉపాధ్యాయులు అనేక సంవత్సరాలుగా విద్యారంగంలో సేవలు అందిస్తూ, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న విషయం మీకు విదితమే.

అయితే, RTE చట్టం-2009 అమలులో భాగంగా ప్రవేశపెట్టిన Section-23 TET నిబంధనను, ఇప్పటికే నియమితులై, దీర్ఘకాల సేవానుభవం కలిగిన ఉపాధ్యాయులపై కూడా వర్తింపచేయడం వల్ల వారికి అనవసరమైన మానసిక ఒత్తిడి, ఉద్యోగ భద్రతపై అనిశ్చితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో 2010 కంటే ముందు నియమితులైన ఉపాధ్యాయులు, ఇప్పటికే శిక్షణ పొందినవారు, అనుభవంలో విద్యాబోధనలో నిష్ణాతులు అయిన కారణాలదృష్ట్యా వారికి TET నుంచి శాశ్వత మినహాయింపు కల్పించేలా చట్ట సవరణ చేయవల్సిందిగా మిమ్మల్ని వినమ్రంగా కోరుతున్నాము.

ఇది ఉపాధ్యాయుల మనోధైర్యాన్ని పెంపొందించి, విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో దోహదపడుతుందని మా విశ్వాసం. ఈ విషయంపై మీరు సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ,

ధన్యవాదములతో

President TUTF ADILABAD. General Secretary TUTF ADILABAD.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని క్రిటికల్ కేర్ ఆస్పత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి జలంధర్ రెడ్డిలు కలిసి 2010 సంవత్సరం కంటే ముందు నియమితులైన ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వుటకు అవసరమైన చట్ట సవరణ చేయాలని విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఆందోళనలో ఉన్న ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగేలాగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా ప్రయత్నం చేస్తానని సానుకూలంగా స్పందించారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి



మిర్యాలగూడ :అమృత్ తెలంగాణ: ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగ్య గోప సముద్రం సీపీఐ(ఎం) సర్పంచ్ గా గెలుపొందిన ముడావత్ సరస్వతి రవి నాయక్ లను ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ.. నిరంతరం విద్యారంగం సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పై అనేక పోరాటాలు నిర్వహించి గత కోంత కాలంగా ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పై గోంతెత్తి అనేక పోరాటాలు నిర్వహించడంతో భాగ్య గోప సముద్రం గ్రామ ప్రజలు అంగం బలం, అధికార బలం, ఆర్థిక బలం లేక్క చేయకుండా నిరంతరం మా సమస్యలు పరిష్కారం కోసం పోరాడే ముడావత్ సరస్వతి రవి నాయక్ ను గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని గ్రామ ప్రజలు ముక్తకంఠంతో ఏకమై గెలిపించడం జరిగిందని అన్నారు.

ప్రజలు నామీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా భవిష్యత్ లో ప్రజా సమస్యలపై విద్యార్థి సంఘం అందించిన స్పూర్తితో బలమైన పోరాటాలు చేసి ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లచ్చిరాం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షా, కార్యదర్శులు మూడవత్ జగన్ నాయక్ కుర్ర సైదా నాయక్ నాగార్జున సాగర్ డివిజన్ అధ్యక్షుడు నల్లబెల్లి జగదీష్, జిల్లా కమిటీ సభ్యులు ధీరావత్ వీరన్న, న్యూమన్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కులను కాలరాస్తే సహించేది లేదు

వేములవాడ : :అమృత్ తెలంగాణ: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే%-%హెచ్ 143) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 27న నిర్వహించనున్న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా పిలుపునిచ్చారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నూతన జీవో నెంబర్ 252 వర్కింగ్ జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ఉందని తీవ్రంగా మండిపడ్డారు.

# నీ మాటలు నీ కుటుంబానికి కరెక్ట్ గా సరిపోతాయి



ఆలేరు :అమృత్ తెలంగాణ: బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ ఒక మీటింగ్ లో తొడలు కొడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక ఆవేశపడుతూ ప్రజలకు అబద్ధాలు చెప్పి మభ్య పెట్టాలని చూస్తున్నావని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం నవతెలంగాణకు పంపిన వీడియో మెసేజ్ ద్వారా ఆయన మాట్లాడుతూ.. కల్వకుంట్ల కుటుంబం పదేళ్ల పాలనలో వేలకోట్లు దోచుకుందని, ప్రజలు గుర్తించే 2023 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గద్దె దించారు అన్నారు. అప్పట్లో తెలుగుదేశం ప్రభుత్వం మంత్రి పదవి ఇవ్వకపోవడంతో మీ నాయన తెలంగాణ ఉద్యమ కారుని వేషం "కట్టే" ఉద్యమ సమయంలో దళితుడే ముఖ్యమంత్రి అని బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలుసుకోగానే ముఖ్యమంత్రి పదవిని "కొట్టే" వచ్చిన పదవి ద్వారా కమిషన్ల పేరుతో ఇంట్లోకి వేలకోట్లు "తెచ్చే"కట్టే కొట్టి తెచ్చి అని నువ్వు మాట్లాడుతున్న మాటలు కేటీఆర్ నీ కల్వకుంట్ల కుటుంబానికి సరిగ్గా సరిపోతాయని ఎద్దేవా చేశారు. మీ అవినీతి పాలన పట్ల ప్రకృతి చేసింది మీరు గొప్పగా చెప్పుకునే కాలేశ్వరం ప్రాజెక్టు ఎన్నికల ముందే కూలిపోవడం చూసి ప్రజలు గద్ద దించారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ సన్న బియ్యం ఇందిరమ్మ ఇండ్లు ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు ఎందుకు ఇవ్వలేదు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజాపాలన చూసి ఓర్వలేకే ఏది పడితే అది మాట్లాడుతున్నావని విమర్శించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా నీవు వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక బిఆర్ఎస్ అన్ని ఫెయిల్యూర్సే అన్నారు. మేనేజ్మెంట్ కోటాలో వచ్చి మంత్రి అయ్యా అన్నారు. రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్గా జడ్పిటిసి ఎమ్మెల్సీగా రెండుసార్లు ఎమ్మెల్యేగా ఒకసారి ఎంపీగా గెలిచి మీ నాయనతో ఛాలెంజ్ చేసి సీఎం అయిన విషయం ప్రజల అందరికీ తెలుసన్నారు. 2024 ఎంపీ ఎన్నికల్లో మీ పార్టీకి గుండు సున్నా వచ్చిందన్నారు.మీ నాయన కెసిఆర్ ని బ్రతిమిలాడి అసెంబ్లీకి తీసుకురా అంటూ హితువు పలికారు. లేకుంటే ప్రతిపక్ష నేత హోదా తీసుకొని నీవు అసెంబ్లీకి రావాలని సవాలు విసిరారు.

# పశువులకు వ్యాధులు రాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి




కుభీర్ :అమృత్ తెలంగాణ: మండలంలో ఉన్న ఆయా గ్రామాల రైతులకు సంబదించిన పశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా పలు జాగ్రత్త లు తీసుకోవలని పశు వైద్యాధికారి డాక్టర్ విశ్వాజిత్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కుభీర్ లో పశు సంవర్ధ శాఖ ఆధ్వర్యంలో గ్రామమలో ఉన్న పశువులకు ఉచ్చిత నట్టల నివారణ మాత్రలను స్థానిక సర్పంచ్ కందురు సాయినాథ్ తో మందులను పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్బంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులను గ్రామమలో ఉన్న రైతులు తమ పశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం అందెంచే ఉచ్చిత మాత్రాలను పశువులకు వేసేలా చూడలని అన్నారు.

అనంతరం నూతనంగా ఎన్నుకున్న సర్పంచ్ సాయినాథ్ కు పశు వైద్యాధికారి విశ్వాజిత్ శలవా పూల మాలతో ఘనంగా సన్మాంచారు. సిబ్బంది పోశెట్టి, అవినాష్, శంకర్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ విస్తరణకు దరఖాస్తుల స్వీకరణ




రాజన్న సిరిసిల్ల : అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గంలో చోటు కోసం ఉత్సాహంగా దరఖాస్తులు సమర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులను చూస్తే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ విస్తరణ కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం 10గం.ల నుంచి ప్రారంభమై సాయంత్రం 4గం.ల వరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ తో కలిసి పిసిసి పరిశీలకులు ఫక్రుద్దీన్, కృష్ణ చైతన్య రెడ్డిలు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్వీకరించిన దరఖాస్తులను పిసిసి ఆధ్వర్యంలో జిల్లాకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో కలిసి పరిశీలించి అర్హులైన వారికి పదవులను కేటాయించనున్నట్లు తెలిపారు.


ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో మంచి ఫలితాలు సాధించిన కాంగ్రెస్ పార్టీ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ తమ సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. సుమారు 150 దరఖాస్తులను స్వీకరించినట్లు పరిశీలకు తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న నాయకులు కార్యకర్తలు అందరికీ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ నాయకులు ఆకునూరి బాలరాజు, మైనార్టీ సెల్ నాయకులు సాహెబ్, మాజీ కౌన్సిలర్లు రాగుల జగన్, వేములవాడ బ్లాక్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, కొమురయ్య, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, రాచర్ల గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సాహెదా బేగం గౌస్, సీనియర్ నాయకులు వైద్య శివప్రసాద్, కొండూరి గాంధీరావు, గొట్టే రుక్మిణి, కూతురు వెంకటరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రెడ్డిమల్ల భాను, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# కుభీర్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




కుభీర్ : అమృత్ తెలంగాణ: మండల కేంద్రమైన కుభీర్ లో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. క్రైస్తవులు గ్రామంలో ప్రధాన విధుల్లో ఎస్తూ భక్తి గీతల మధ్య భారీ ఈరెగింపులు నిర్వహించారు. చిన్న పెద్దఅంత కలసిఆడి పడుతూఉత్సవాంగ గడిపారు. అనంతరం ఎస్తూ క్రీస్తు మందిరంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి పరస్పరం ఒక్కరిఒక్కరు క్రిస్మస్ వేడుకల శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమం లో సంజీవ్,జాన్, శ్యామ్లాల్ దేవిదాస్, మధు,రాజు, దీపు,సందీప్ తదితరులు ఉన్నారు.

# బాలీవుడ్ లో బడా నిర్మాణ సంస్థలో మాళవిక



సినిమా తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. మాళవిక నటించిన ఎన్నో డబ్బింగ్ సినిమాలను తెలుగు ఆడియన్స్ ఇప్పటికే చూసేశారు. మాళవిక ఇండస్ట్రీలోకి వచ్చి ఆల్రెడీ పదేళ్లు దాటుతోంది. పదేళ్ల తర్వాత అమ్మడు ఇప్పుడు తెలుగులో సినిమా చేస్తుంది. మారుతి దర్శకత్వంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో మాళవిక లీడ్ రోల్ లో నటిస్తోంది. రాజా సాబ్ తర్వాత మాళవికకు తెలుగులో మరిన్ని ఛాన్సులు క్యూ కడతాయని అందరూ అంటున్నారు. ఇదిలా ఉంటే మాళవిక గతేడాది యుధ్ర అనే సినిమాతో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. సిద్దాంత్ చతుర్వేది హీరోగా రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో ఆడియన్స్ ను మెప్పించలేకపోయింది. ఇదిలా ఉంటే మాళవిక ఇప్పుడు మరో బాలీవుడ్ సినిమాకు సైన్ చేసిందని వార్తలు వినిపిస్తున్నాయి. రొమాంటిక్ కామెడీ జానర్ లో రూపొందనున్న ఓ భారీ ప్రాజెక్టుకు మాళవిక సైన్ చేసినట్టు తెలుస్తోంది. ఓ భారీ నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మించనుందని టాక్ వినిపిస్తోంది.

# రవితేజ.. పర్ఫెక్ట్ పండగ ప్లాన్



మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం తన కెరీర్‌ను మళ్లీ ట్రాక్‌లోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇటీవల వరుస అపజయాలతో వెనుకబడ్డ రవితేజ, తన తదుపరి సినిమాలకు చాలా జాగ్రత్తగా స్క్రిప్టులు ఎంపిక చేసుకుంటున్నాడు. మాస్ జాతర అనే హై వోల్టేజ్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌తో త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే, తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఫిలింనగర్‌లో చక్కర్లు కొడుతోంది. రవితేజ కూడా వెంకటేష్ తరహాలో టార్గెట్ సెట్ చేసుకున్నట్లు తెలుస్తోంది.


ఇటీవల వెంకటేష్ – అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఏ రేంజ్ లో హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వెంకీ కెరీర్ లో బిగ్గెస్ట్ గ్రాసర్ గా 300 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టడం విశేషం. ఈ సినిమా సక్సెస్ కావడానికి కాంబినేషన్ ఒక కారణమైతే రిలీజ్ స్లాట్ మరో ముఖ్యమైన రీజన్. ఇక రవితేజ కూడా వచ్చే ఏడాది సంక్రాంతి బరిలోకి దిగబోతున్నాడట. సాధారణంగా సంక్రాంతి టాలీవుడ్‌కు బిగ్గెస్ట్ సీజన్. ప్రతి పెద్ద హీరో తన సినిమాను ఈ పండగ సీజన్‌లో రిలీజ్ చేయాలని చూస్తాడు.

ఇప్పటివరకు ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్, చిరంజీవి–అనిల్ రావిపూడి ప్రాజెక్ట్‌లు ఈ ఫెస్టివల్ సీజన్ కోసం లైన్‌లో ఉన్నాయి. ఇప్పుడు ఈ పోటీకి మాస్ మహారాజా కూడా జాయిన్ అవుతుండటంతో సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. సంక్రాంతి సక్సెస్ రేషియోలో ఉన్న అనిల్ ఈసారి చిరంజీవితో వస్తున్నారు కాబట్టి ఆ సినిమాకు పోటీగా నిలవడం అంత ఈజీ కాదు. అయితే రవితేజ కూడా ఓ ప్లానింగ్ తోనే వస్తున్నాడు. తన కొత్త సినిమాను క్లాస్ మేకర్ కిషోర్ తిరుమల దర్శకత్వంలో చేయబోతున్నాడనే న్యూస్ కన్ఫర్మ్ అయింది. కిషోర్ తిరుమల సినిమాలకు యూత్, ఫ్యామిలీ ఆడియన్స్‌లో మంచి క్రేజ్ ఉంటుంది.

నేను శైలజ, చిత్ర లహరి వంటి ప్రాజెక్ట్స్‌తో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్న దర్శకుడు, రవితేజతో కలిసి ఏ తరహా కథను తీసుకురాబోతున్నాడనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకు రవితేజ మాస్ యాక్షన్ పాత్రలలోనే ఎక్కువ కనిపించాడు. అయితే, ఈసారి మాత్రం ఫ్యామిలీ, ఎమోషనల్ ఎలిమెంట్స్ కూడా ఉండేలా స్క్రిప్ట్‌ను ప్లాన్ చేసినట్లు సమాచారం. దీంతో ఇది సంక్రాంతికి పర్ఫెక్ట్ సినిమా అవుతుందనే ఆలోచనలో ఉన్నారట.

వెంకటేష్ తరహాలోనే మాస్ రాజా కూడా సంక్రాంతి టైమ్ లో సీజన్ కు తగ్గ కాంటెంట్ తో హిట్టు కొట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నాడు. గతంలో దసరా, రామారావు ఆన్ డ్యూటీ లాంటి సినిమాలను నిర్మించిన ఈ నిర్మాత ఇప్పుడు రవితేజ – కిషోర్ ప్రాజెక్టును కూడా గ్రాండ్ గా నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. మాస్, క్లాస్ మిక్స్‌గా రూపొందనున్న ఈ సినిమా, సంక్రాంతి రిలీజ్ కోసం ముందుగానే ప్లాన్ చేయబడింది.

# ఎప్పుడు ఏ వైపు నుంచి ఫోటో తీస్తారో తెలీదు!



ఇటీవలి ఇంటర్వ్యూలో ఆమె శరీర తత్వం, దాంతో పాటే వచ్చిన ఇమేజ్‌ని మేనేజ్ చేయాల్సిన అవసరం గురించి మాట్లాడింది. బాడీ ఇమేజ్‌తో తన కష్టాల గురించి ఎప్పుడూ ఓపెన్‌గా చెప్పే నటి సోనాక్షి సిన్హా, తన అధిక బరువు గురించి ఎప్పుడూ ఓపెన్ గా మాట్లాడుతుంది. ప్లస్ సైజ్ తనకు ఎప్పుడూ అడ్డంకి కాదని ధైర్యంగా చెబుతుంది. ఇటీవలి ఇంటర్వ్యూలో ఆమె శరీర తత్వం, దాంతో పాటే వచ్చిన ఇమేజ్‌ని మేనేజ్ చేయాల్సిన అవసరం గురించి మాట్లాడింది. దీని కారణంగా పబ్లిక్ లో గోప్యత విషయమై గందరగోళం నెలకొంటుందని, భారతదేశంలో ఈ విషయంపై జాగ్రత్త వహించాలని సోనాక్షి అంది. అలాగే తాను భారతదేశంలో స్విమ్మింగ్‌ను ఎందుకు ఇష్టపడను?అనే విషయాన్ని కూడా మాట్లాడింది. ఈత దుస్తులను ధరించేటప్పుడు.. ముఖ్యంగా పెరిగే వయసులో నేను ఎల్లప్పుడూ స్పృహతో ఉన్నాను. నేను ముంబయిలో లేదా ఈ దేశంలో ఈత కొట్టను.ఎందుకంటే ఎవరైనా రహస్యంగా ఫోటో తీసి ఎప్పుడు ఎక్కడికి పంపుతారో నాకుతెలియదు. ఇది ఇంటర్నెట్‌లో షికార్ చేయడం నాకు ఇష్టం లేదు. నేను భారతదేశం వదిలి ఎక్కడికైనా వెళ్లినప్పుడుఈతకొడతాను.అనిస్పష్టంగా చెప్పింది. సినిమాఈ భయంవెనక ఏదోఒకకారణం ఉంటుంది.అలాగే నన్ను బరువుతగ్గాలనిఅమ్మఎప్పుడూ చెబుతూ ఉండేదని, కానీదానికి విరుద్ధంగా చేయడానికి ఇష్టపడేదానిని అని కూడా సోనాక్షి తన మొండితనం గురించి చెప్పింది.చిన్న పిల్లలుగా మనస్తత్వాలు అలా ఉంటాయి. కానీ మా అమ్మ నాకు చెప్పడం మానేసిన రోజునే నా బరువు గురించి నేను ఏదైనా చేయాల్సిన అవసరం ఉందని నాకు అనిపించిందని తెలిపింది.




# బికినీ బ్యూటీ సోనాల్ పర్ఫెక్ట్ టోన్డ్ లుక్



బాలయ్య–బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది సోనాల్ చౌహాన్ పరిచయం అవసరం లేదు. బాలయ్య–బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది. అయితే సక్సెస్ ఉన్నా ఈ భామకు ఏదీ కలిసి రాలేదు. ప్రభాస్ ఆదిపురుష్ చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన ఈ బ్యూటీ బంగ్లాదేశ్ కి చెందిన ప్రముఖ పంపిణీదారుడు నిర్మిస్తున్న ఓ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీలో ఛాన్స్ కల్పించాడు. థర్డ్ పేరుతో ఈ మూవీ డాలీవుడ్ (బంగ్లాదేశ్) లో విడుదల కావాల్సి ఉంది. అయితే దానికి సంబంధించిన సరైన అప్ డేట్ లేదు. సౌత్ లో అన్ని పరిశ్రమలతో సంబంధాలు ఉన్నా, హిందీ పరిశ్రమను సోనాల్ ఎప్పటికీ వదిలిపెట్టదు. తాజాగా సోనాల్ చౌహాన్ షేర్ చేసిన ఫోటోషూట్ ఒకటి అంతర్జాలంలో సునామీ స్పీడ్ తో దూసుకుపోతోంది. సోనాల్ మతిచెడే బికినీ ఫోటోషూట్ లో టోన్డ్ లుక్ తో ఆకట్టుకుంది. తన కళ్లకు అందమైన బ్లాక్ రేబాన్ ని ధరించి మోడ్రన్ టచ్ ఇచ్చింది. బికినీపై మెస్సీ స్లిప్ ఆన్ డ్రెస్ ధరించిన చౌహాన్ రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చింది. సోనాల్ స్పెషల్ ఫోటోషూట్ వేగంగా యూత్ లోకి దూసుకెళుతోంది. వరుస ఫోటోషూట్లతో గ్యాప్ లెస్ గా సోనాల్ ప్రయత్నం చూసి, తిరిగి టాలీవుడ్ అవకాశాలు కల్పిస్తుందేమో చూడాలి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com